# చక్కిలిగిలి

విజయవాడ,

1.2.84.

నాన్నగారికి—

మీరు రాసిన వుత్తరం అందింది. కానీ ఇప్పుడు నా ఆర్థిక పరిస్థితి అంతగా బాగోలేదు. అందుకనే మీరు ఇబ్బందిలో వున్నారని రాసినా ఆదుకోలేకపోతున్నాను. మీరు వుత్తరం రాయడం వారం ఆలస్యమైతే, నా దగ్గర నుంచే మీకు అటువంటి వుత్తరం అంది వుండేది. వేరేగా భావించవద్దని కోరుతూ—

మీ కుమారుడు.

విజయవాడ

1.2.84

డియర్ శ్రీమతీ-

నీ అంచనా సెంట్ పర్సెంట్ కరెక్ట్. ఇది మా బోనస్ వచ్చే నెల అని మా నాన్నగారికీ తెలుసు. ఆయన అవసరమంటూ అర్జంటుగా డబ్బు పంపమని రాశారు. నువ్వు పురిటికి వెళ్తూ మరీ మరీ చెప్పినట్లు- నేనే చాలా ఇబ్బందులోవున్నా, నా వల్ల కాదు అంటూ ఇవాళే ఆయనకి వుత్తరం రాసి నీకు అయిదు వేలు డిమాండ్ డ్రాఫ్ట్ పంపుతున్నాను. ముత్యాల

హారం చేయించుకో. త్వరలోనే నీ దగ్గరనుంచి శుభవార్త అందుతుందని ఆశిస్తూ ఈ చిన్న బహుమతితో నీకు గిలిగింతలు పెట్టాలనుకున్నాను.

నీ బ్రహ్మం.
రాజమండ్రి,
3-2-84

చిరంజీవి బ్రహ్మన్ని ఆశీర్వదించి వ్రాయునది—

నువ్వు రాసిన వుత్తరం అందింది. కానీ అది నాకు రాసింది కాదు. బహుశా నాకు, మీ ఆవిడకి ఒకేసారి వుత్తరాలు రాసుంటావు. కాని పొరబాటున ఒకళ్ళ వుత్తరం మరొకళ్ళకి పంపావు. మీ ఆవిడకి చక్కిలిగింతలు పెట్టడమేమోగాని నాకు కళ్ళు తెరిపించావు. నీ చదువుకి నేను పెట్టిన ఖర్చుకు డిమాండ్ డ్రాఫ్ట్‌ని సాధ్యమైనంత త్వరలో పంపు.

—సాంబమూర్తి.

(ఆంధ్రపత్రిక)